# వెండి కొబ్బరికాయ

కూచి సాయి శంకర్

‘మహిత’ అంటే నా కెంతో ఇష్టం. విరబూసిన మల్లపందిరి వెన్నెల చీర కట్టుకున్నంత అందంగా పాలనురుగు వెండిగ్లాసు అంచు మీద నించున్నట్లూ, వెన్నెల కిరణం పన్నీటి అలమీద మెరిసినట్లూ ఉంటుంది.

మహిత మండలీక శర్మగారి అమ్మాయి. గొడుగులో బెత్తం పెట్టి భయపెడుతూ విద్యార్థులకు విద్య చెప్పడం దగ్గర్నుంచి, ఊరి పెద్ద పైడి నాయుడి బొమ్మని కాదని నెహ్రూ గాంధీ కలసి మాట్లాడుకునే చిత్రాన్నే బళ్ళో పెట్టాలని బెత్తంతో బెదిరించి, బల్లగుద్ది మరీ ఊరి జనాన్ని ఒప్పించి మెప్పించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శర్మగారు.

కాట్రానికోన పరిసర ప్రాంతాల్లో శర్మగారంటే ఇప్పటికీ సైకిళ్ళూ, కార్లూ దిగి దండం పెట్టే పూర్వ విద్యార్థులు పదుల సంఖ్యలో ఇంకా జమ అవుతూనే ఉంటారు.



ఇలాంటి వారి కూతురికి జత ఐతే జన్మధన్యం అనిపించింది. పైగా మహిత వయోలావణ్య మహిమ నాకు నిద్రపట్టనీడం లేదు. ఇక ఏమైతే అవుతుందని తెగించి ఓ రోజు శర్మగారి ఇంటి తలుపు తట్టాను.

నా అదృష్టం కె. ఆర్. విజయలా నవ్వి మహిత వచ్చి తలుపు తీసింది. గుర్రమంత పిల్లరా అని గుడ్లప్పగించి చూస్తూండిపోయా...

''నాన్నగారి కోసమా!'' అంది వీణమీటినట్లు. నా నోట మాటపెగలక నా తలకాయే 'ఔను' అన్నట్లు సమాధానం చెప్పింది.

''నాన్నగారూ! మీ కోసమే ఎవరో'' అంటూ మహిత నన్ను అలా అరుగుమీదున్న బల్లమీద కూర్చోమని సంజ్ఞ చేసి వెళ్ళింది.

శర్మగారొచ్చారు. లేచి నమస్కారం పెట్టాను. మా చర్చ ప్రారంభం అయింది.

''నా పేరు క్షీరసాగరం అండి! ముక్తేశ్వరం బళ్లో తెలుగు చెప్తాను. మీ పేరూ ఖ్యాతీ విని, మీ విషయం సాంతం తెలిసి పరిచయం కోసం వచ్చాను'' అని ఆగాను.

అన్నిటికంటే 'ముక్తేశ్వరం బళ్ళో తెలుగు చెప్తాను' అన్నమాటకి శర్మగారి ముఖం ముడతలు కనిపించనంతగా వికసించింది.

''అలాగా! నీ ఈడు కుర్రాళ్ళంతా కంప్యూటర్లూ, కాలిక్యులేషన్లూ, సెల్లూ..గిల్లూ అంటూ కాళ్ళు హవాయి చెప్పుల్లో ఉన్నా కళ్ళని అమెరికా కేసీ, లండన్ కేసీ ఇసాపట్నం లైటు హౌస్‌లో తిప్పుతున్న ఈ కాలాన... నేనూ! తెలుగు చెప్పే చాదస్తుణ్ణంటూ నువ్వు కనపడ్డం...చాలా సంబరమోయ్... జ్ఞానసా...''

''క్షీర..క్షీరసాగరం'' అండి.

''క్షీరసాగరం! బావుందోయ్ పేరు. ఐతే! క్షీరం... ఇప్పుడు నువ్వు తెలుగు సాగరానివన్న మాట..''

''కాదండి! ఇంకా పిల్లకాలువనే! మీ బోంట్ల శుశ్రూషలో..సాగరమౌదామనీ, సార్థక నామధేయుణ్ణవుదామనీ ఆశ...తమ కటాక్షం'' అని పొగడ్తల సాంబ్రాణి పొగేశా.

''చమత్కారివేస్మీ! జానూ... ఎంచక్కని తెలుగు చదివి, మేష్టరుగిరీ వెలగబెడుతూ. ఇంకా నాలాంటి వాడి దగ్గర శుశ్రూష అంటున్నావు! ఏవిటోర... నీ వాలకం త్రికసంధిలా తమాషాగా ఉందోయ్'' అన్నారు జంధ్యం ముడి సవరించుకుంటూ శర్మగారు.

''ఏం లేదండి! భట్టీయం వేసి ఎంత చదివినా అది ఇదిగో ఇలా పాఠశాలల్లో పిల్లకాయల వరకే! లోకానుభవం కావాలంటే గురు ముఖతః విషయం తెలుసుకోవాలి కదండీ...''

''ఐతే! ఇప్పుడు నీకు లోకానుభవానికి కావలసిన చదువు, విషయ పరిజ్ఞానం నన్ను నేర్పమంటావు! అదీ నా దగ్గరైతేనే బావుంటుంది అంటావు... అంతేనా!'' అన్నారు. మరింత పొగడ్తల సాంబ్రాణి పొగ కావాలనేట్లు.

అంతే! ఒఖ్ఖసారిగా తేలుకుట్టినట్లు లేచి ఆయన రెండుకాళ్ళ మీదాపడి, తలానించి 'కాబోయే మావగారు... తప్పులేదు' అని మనసులో అనుకుని, పైకి 'మీ కటాక్షం' అన్నాను అంబరమంటిన సంబరంతో.

''సరే! లేలే!! ఐనా సాగరం... ఇవన్నీ పుస్తకాల్లోంచి పీకిపాకం పట్టేవీ, కలంబలం పుచ్చుకొని కాగితాలని ఖరాబు... ఏవిటీ! బరాబరా ఖరాబు చేసేవీ కావు! అంతా మన రచ్చబండ వ్యవహారం. చేతికి తగిలిన విషయం గురించి నోరు చేసుకుని, ఆపై తీర్మానించుకొని కసరత్తూ అనీ చెయ్యాలి. స్మృతం పెట్టాలి. సరే! రేపణ్ణుంచి కాస్తంత వీలూ, చాలూ చూసుకొని నా దగ్గరకు వస్తూండు. తప్పకుండా ఈ గురు ముఖతః నేర్చుకొండువు. ఔనూ...నీ పేరు క్షీరసాగరం! బావుందయ్యా! నీ పేరంత బావుంది నీ వృత్తీ, ప్రవృత్తీ.. నాకు నచ్చింది శుభం!'' అని దీవించారు శర్మగారు.

ఇక అక్కడి నుండి నా శుశ్రూష మూడు విషయాలూ ఆరుచర్చల్లా సాగుతున్నాయి.

పదవీ విరమణ తరువాత పన్లెక్కువయ్యాయన్నట్లు! లేచింది మొదలు పడుకోబోయే దాకా ఇది ఉపయోగం! ఇది కాదు!! అని తేడా తెలీకుండా మాష్టారి వ్యాపకం సాగుతూండేది. ఆ మధ్యలో తీరిక చిక్కినప్పుడు నా పని.

ప్రొద్దుటే గిలకబావి దగ్గర మొదలయ్యే చర్చ అంచెలంచెల మోక్షంలా పూజాగదీ, భోజనాల వేళా, వీధరుగూ దాటి.. ఎక్కడ వీలుంటే అక్కడ తిరిగి... చివరగా పక్షులుచేరే వేళకి, పలహారం సమయానికి మాష్టారి ఇంటరుగు చేరేది.

''సరేనోయ్! క్షీరం... నే చెప్పిన, అదే! మనం మాట్లాడుకున్న విషయాలన్నింటినీ ఇంటికెళ్ళి మధించు! ఏవైనా లోతూ, పాతూ తడితే రేపు వచ్చి వినిపించు! అన్నట్లూ... శివాలయం వెనక వీధనన్నావు కదూ నీ బస. రేపొచ్చేటప్పుడు గుళ్ళోకెళ్ళి, పూజారిగార్నడిగి నాలుగు పుంజీలు నాగమల్లిపూలు తీసుకురా... మా అమ్మాయికవంటే ఎంతో ఇష్టం...మరవకే!'' అని నన్ను సాగనంపేవారు.

శుశ్రూష మాటదేవుడెరుగు! ఈ గమ్మత్తు కలయికలో మాష్టారి లోకానుభవం తో కన్న నాగమల్లి పువ్వు లందుకునే వేళ మహితతో నాకు భలే చనువు ఏర్పడింది. ఇదేనాకూ ఆనందమైంది. ఈ ఆనందం త్యాగరాజు కృతిలా 'అనుభవైకవేద్యమే!' అందుకే మహితపై నా ప్రేమ నా మనసున పచ్చల పచ్చబొట్టైంది.

శర్మగారింట నా పరిచయం ముదిరి తీగపాకాన పడ్డాక... 'అచ్చిగాడి పెళ్ళిలో బుచ్చిగాడి కోపొచ' అన్నట్లు మహితతో నా వాలకం పరిచయం సందట్లో సడేమియా... ఎలాగంటే..

అట్ల తద్ది వచ్చిందంటే ఆమె అడక్కుండానే మనసుకనిపెట్టి కాలవ గట్లంపట సైకిలు తొక్కుకుంటూ వెళ్లి..వానపల్లి అబ్బాయి మాష్టారి బడి దొడ్లో దూరి గోరింటాకు దూసుకు వచ్చి మహితకి ఇచ్చేవాణ్ణి అంతేకాక చేతులు ఎర్రగా పండడానికి గోరింటాకు రుబ్బేవేళ అందులో చింతపండు వేయాలని చిట్కా చెప్పేవాణ్ణి. తను అలానే చేసి చిలకముక్కు చేతి కళ్ళను చూసి మురిసిపోయేది. నన్ను మురిపించేది.



చమత్కారివేస్మీ! జానూ... ఎంచక్కని తెలుగు చదివి, మేష్టరుగిరీ వెలగబెడుతూ. ఇంకా నాలాంటి వాడి దగ్గర శుశ్రూష అంటు న్నావు! ఏవిటోర... నీ వాలకం త్రికసంధిలా తమాషాగా ఉందోయ్

అలానే! తను పెట్టుకున్న వెండిపట్టీలు రూపు కోల్పోతే, అవి పుచ్చుకొని విభూదిలో తోమి, తోమి..చక్కగా మెరిపించి ఇచ్చేవాణ్ణి.

అమలాపురం వెంకటేశ్వరుని రథోత్సవంలో రథశిఖరం తగిలేలా అరటిపళ్ళు విసరడం, తీర్థంలో తనుతాగే చెఱుకు రసంలో నిమ్మడిప్ప పిండించడం కూడా చేసేవాణ్ణి.

ఇలా మహిత తో నా బంధం... ఓ ఆనందపథం!!

''ఇవి సరే! ప్రేమ ముదురుతోంది మరి పెళ్ళికి దారేదీ'' అని పిల్లకాయల పేపర్లు దిద్దకుండా మరీ ఆలోచించేవాణ్ణి. ఇలాంటి సమయంలో...

''అయినవిల్లి విఘ్నేశ్వరుడికి నూట ఎనిమిది కొబ్బరికాయలు కొట్టాలోయ్ క్షీరం! అమ్మాయి పెళ్ళి తొందరలో జరిపించమని ఆ స్వామికి ఇది



ఏడ్చినట్లే ఉంది మీ తెలివీ మీ లోకజ్ఞానం గోడకి మేకు కొట్టి పటం తగిలించినట్లు!! అరే ఎదుటి వాళ్ళు ఏమంటున్నారు, వారి మనసులోని విషయమేమిటో తెలుసుకోవాలని మీకుండదా! ఎంతసేపూ శుశ్రూషలూ, గోంగూరా అంటూ ఏం లోకానుభవం నేర్చుకున్నారు నా బొంద!''

''ఈడు దాటుతోంది, వయసైఛస్తోంది... అంచేత చక్కని చుక్కలాంటి, జున్నుముక్కలాంటి పిల్ల దొరికింది కదా...చక్కగా దాని మనసులోకి తొంగి చూసి... అది చెప్పే విషయం గ్రహించాలనే ధోరణి లేదేం మీకు...

నా ముందస్తు మొక్కు! అంచేత...రేపు బ్రాహ్మీలోనే లేచి అయినవిల్లి అబ్బన్న కొట్లో నాడెం గట్రా చూసి ఆ కొబ్బరి కాయల్ని నువ్వు ఏర్పాటు చేసి పెట్టాలయ్యా... ఏం... కుదురుతుందా...నీకూ...'' అన్నారు మాష్టారు ఉత్సాహంగా సీతాకల్యాణం పుస్తకానికి కొత్త అట్టవేస్తూ.

ఆయన ఇలా చెబుతుండగా ఆయన వెనక వైపు కిటికీ వైపుకి నా చూపు మళ్ళింది. అక్కడ ఆ కిటికీ వెనక మహిత! క్షీరసాగరమథనం వేళ దేవతలకి ఇవ్వవలసిన అమృతంతో తానే అభ్యంగనం చేసిన మోహినిలా...నవమోహినిలా ఉంది తల దువ్వుకుంటూ..

అలా తలదువ్వుకుంటూనే...చక్రాల్లాంటి కళ్ళతో నాకేదో సందేశం పంపిస్తోంది ఒకటికి నాలుగుసార్లు. సంజ్ఞ చేస్తోంది ఒకటికి పదిసార్లు.

నాకు విషయం అస్సలు తలకెక్కడం లేదు. పైగా శర్మగారి కొబ్బరికాయ గోలొకటి నా ప్రాణానికి. పోనీ తెగించి నేను సంజ్ఞల పురాణం ఇప్పుడామంటే శర్మగారి కళ్ళు నన్ను పూర్తిగా చూస్తూ ఉన్నాయి. దేనికీ వీలు చిక్కడం లే!

మహిత మాత్రం తన హావభావవిన్యాసాలని ఏ మాత్రం తగ్గించక నా నుండి ఏదో సమాధానం రాబట్టాలని విశ్వప్రయత్నం చేస్తోంది.

''ఏవిటదీ! నాతో తనకేదైనా పనుందా! లేకపోతే ఎక్కడికీ వెళ్ళకుండా తన ఎదురుగా ఉండమనా...మరింకేవిటి!'' అని నేను పరిపరి విధాల ఆలోచిస్తున్నాను సరిగ్గా అప్పుడే...

''ఏవయ్యా! ఏవిటా పరధ్యానం!! చెప్పు కొబ్బరికాయల్ని నాడెంగా ఏర్పాటు చేయడం నీకు కుదురుతుందా! లేదా!!'' అని శ్రుతిపెంచి మరీ అడిగారు నా మొహంలో మొహం పెట్టి శర్మగారు.

కళ్ళూ, చెవులూ తప్ప దేహం అశాశ్వతమనిపించిందా క్షణాన. చెవులు శర్మగారూ, కళ్ళు మహితా కాజేసుకున్నారనిపిస్తోంది.

''ఇక లాభం లేదు! ఇద్దర్లో మహితకే నా ప్రథమ తాంబూలం'' అని నిర్ణయించుకొని, ఆమె సంజ్ఞనీ, సందేశాన్నీ అర్థం చేసుకున్నట్లుగా హావభావ విన్యాసం చేస్తూ... ఏమైతే ఔతుందని శర్మగారితో...

''ఎబ్బే! లేదండి...నాకు కుదరదండి!! అవతల పిల్లలకి డమ్మీ పరీక్ష పెడుతున్నానండి.. ఈ విషయం లో హెడ్డుగారికీ చెప్పానండి... అంచేత ఈ మాటికి కుదరదండి'' అనేశా!!

అనేసి... 'సంతోషంగా.. ఇదీ నా ప్రజ్ఞ' అనే భావం ప్రదర్శిస్తూ కిటికీ వెనుక మహిత వైపు చూశా! ఉలిక్కిపడ్డా...అదిరిపడ్డా!!

జీవితంలో మొదటిసారి 'లంగా ఓణీ వేసుకున్న మధ్యాహ్నం సూరీణ్ణి' చూశా!

నా గొంతులో పచ్చివెలక్కాయి పకపకలాడింది!

ఇలా పకపకలాడిన కొన్నాళ్ళకి చిత్రంగా నా బతుకు కళకళలాడింది. ఆ వెనుకే రెణ్ణాళ్ళకి నాకు మూడింది... ఎలాగంటే...

''ఏడ్చినట్లే ఉంది మీ తెలివీ మీ లోకజ్ఞానం గోడకి మేకుకొట్టి పటం తగిలించినట్లు!! అరే ఎదుటి వాళ్ళు ఏమంటున్నారు, వారి మనసులోని విషయమేమిటో తెలుసుకోవాలని మీకుండదా! ఎంతసేపూ శుశ్రూషలూ, గోంగూరా అంటూ ఏం లోకానుభవం నేర్చుకున్నారు నా బొంద!''

''ఈడు దాటుతోంది, వయసైఛస్తోంది... అంచేత చక్కని చుక్కలాంటి, జున్నుముక్కలాంటి పిల్ల దొరికింది కదా...చక్కగా దాని మనసులోకి తొంగి చూసి... అది చెప్పే విషయం గ్రహించాలనే ధోరణి లేదేం మీకు...''

''ష్ చచ్చాననుకోండి ఆ రోజు! అదే అయినవిల్లి గణపతికి నూట ఎనిమిది కొబ్బరి కాయలు ఏర్పాటు చేస్తావేవిటోయ్ క్షీరం..! అని మా నాన్నగారు మిమ్మల్ని అడుగుతూంటే... 'చేస్తానని చెప్పవయ్యా స్వామీ!' అని నా మటుకు నేను కిటికీ ఎక్కి కూచిపూడీ, భరతం అభినయించి మీకు చెబుతున్నా... మీ ఆనపబుర్రకి కించిత్ కూడా ఎక్కించుకోరే విషయం...''

''పై పెచ్చు అర్థమైన వాడ్లా... జడ్డి మొహం పెట్టి... ఊహూ కుదరదండీ అంటూ కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం ఒకటీ నా ప్రాణానికి.''

''ఐనా ఆ సమయాన ఏదో నేను ముందడుగు వేయబట్టి గానీ లేకపోతే మీరు ఆ ముక్తేశ్వరం స్కూల్లో మురిగిపోదురు, నేను ఏ ధ్వజస్తంభంగాణ్ణో కట్టుకొని. ఏ గుళ్ళోనో కొబ్బరి చిప్పలూ, అరటి పళ్ళూ ఏరుకుంటూ అఘోరిద్దును...''

''రాత బావుండి! కాలం కటాక్షించి.. మీ ఆనపబుర్రలోనూ కొంత గుంజుండి, ఆ నూట ఎనిమిది కొబ్బరికాయలు ఏర్పాటు చేయక పోయినా... ఆ తరువాత ఎంచక్కా మీరు ఆ గుడికెళ్ళి ఎంతో శ్రద్ధతో నా పేరు మీద అలా 'వెండి కొబ్బరికాయ' హుండీలో వేయడం, అభిషేకం చేయించడం ఎంతో మంచిదైంది.''

''అందుకే సాక్షాత్తూ స్వామే పంపినట్లు పూజారిగారు మా ఇంటికే వచ్చి మా నాన్న గారితో ఈ విషయం అనబట్టీ, నాతో నాన్నగారు చెప్పబట్టీ, నాకు మీ లోకజ్ఞానం మీద కొండంత జాలీ! మీ మీద గోదారంత ప్రేమా...కలగడం చకచకా జరిగి ఇద్దరికీ ఇలా పెళ్ళైంది.''

''ఏమైనా శ్రీవారూ! నాన్నగారి దగ్గర నేర్చిన లోకానుభవాల చదువు మీకు సరిపోయినట్లు లేదు!! మిగతా అనుభవాల చదువు నా దగ్గర చదూకోండి'' అంది మహిత... నా మహిత నా మొహంలో మొహం పెట్టి కొంటెగా చూస్తూ, కనుసైగ చేస్తూ.

అప్పట్నుంచీ మహిత సంజ్ఞల్ని, బుద్ధిగా చదువుకుంటున్న నాలో వెన్నెల... నా జీవితంలో వెన్నెల 'వెండివెన్నెల'...

★